# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం | 18 | జూలై | 2025 | పేజీలు: 5




4

## పిల్లల్లో పోషక ఆహార లోపాన్ని నియంత్రించాలి



## ఆపద సమయాలలో మొదటి ఆపద్బాంధవుడు

# పోలీసు



5

- డయల్ 100 లోని పెట్రో కార్, బ్లూ కోర్ట్ సిబ్బందికి సిపిఆర్, అత్యవసర సమయాలలో స్పందించేందుకు శిక్షణ
- ప్రథమ చికిత్స పై నిష్ణా తులైన డాక్టర్లచే ఒకరోజు శిక్షణ
- ఆపద సమయాలలో సిపిఆర్ ఎప్పుడు చేయాలి, ఎందుకు చేయాలి? ఎలా చేయాలి, అనే అంశాలపై పూర్తి శిక్షణ
- రెండు విడతలలో పాల్గొన ను న్న 120 పోలీసు సిబ్బంది
- ఎస్పీ అఖిల్ మహాజన్




## మహారాష్ట్ర వెదురు రిసేర్చ్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించిన

## నార్నూరు మహిళా ఎస్ఎస్‌జి సంఘ సభ్యులు

**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 17 (ప్రజాజ్యోతి):** అదిలాబాద్ జిల్లా అతి మారు మూల నార్నూర్ మండలానికి చెందిన ఐకేపీ సెర్ప్ ఏపిఎం, సి సి,స్వయం సహాయక సంఘ స భ్యులు గురువారం మహారా ష్ట్ర చంద్రపూర్ జిల్లాలోని చీచు పల్లి గ్రామంలో ఉన్న వెదురు మలిషియర్స్ ట్రైనింగ్ సెంటర్ ని ఎక్స్పోజిట్ విజిట్ లో భా గంగా సందర్శించారు. ఈ సం దర్భంగా

మిగతా 2లో..



5

## అధికారులతోనే ఆటలా..

ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేస్తున్న సాండ్ బజారు పనుల అడ్డగింపు

ప్రభుత్వ హెచ్చరికా బోర్డు ధ్వంసం

వెనకుండి నడిపిస్తున్న ఓమాజీ వైస్ ఎంపీపీ, ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు



4

## ఉన్నత విద్యలో రాణిస్తున్న పోలీసు పిల్లలకు అభినందనలు




2

## అస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ వల్ల అపురూపమైన ప్రగతి సాధించాం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## నార్నూరు మహిళా ఎస్ఎస్‌జి సంఘ సభ్యులు

(మొదటి పేజీ తరువాయి... )



ఆ గ్రామంలో వెదురు చెట్లు పెంపకంతో వాటి నుంచి వచ్చే కలుపతో తయారీ చేసే వస్తువులు ఏ విధంగా తయా రు చేస్తున్నారు, వాటికి ఏ వి ధంగా మార్కెట్ సౌకర్యం కల్పి స్తున్నారనే విషయాలు తెలు సుకున్నారు. వెదురు పెంపకం వల్ల తయారు చేస్తే వస్తువు ల రకాలు కావలసిన నైపుణ్యం పరికరాల గురించి అక్కడ ఉ న్న అధికారులు మహిళా సం ఘ సభ్యులకు వివరించారు. వాటికి కావలసిన గ్రా మెటీరి యల్స్, వాటిని ఏ విధంగా తయారు చేయాలి, ఎన్ని రకా ల వస్తువులు తయారు చేయ వచ్చు, ప్రస్తుతం వాటి మీద జీ వనం పొందుతున్న వ్యా పారు ల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా నార్నూర్ ఏ పీఎం మైసా రమేష్, సిసి కిష న్, మహిళా సంఘ సభ్యులు వారికి ఉన్న సందేహాలను అ క్కడున్న అధికారులతో ని వృ తి చేసుకున్నారు. చంద్రాపూర్ జిల్లాకు చెందిన వెదురు రీసెర్చ్ ట్రైనింగ్ సెంటర్ అధికారి, ప్రొ ఫెసర్ విలాస్, కోసం యోగితా, ఎఫ్ ఆర్ ఓ సుభాష్, తదితరు లు మహిళా సంఘాలకు, ఐకెపి సిబ్బందికి ఉన్న సందేహా లు నివృత్తి చేశారు. వెదురు చెట్లు పెంపకం వల్ల వేలాదిమందికి ఏ విధంగా ఉ పాధి పొందుతున్నారు, వాటి నుంచి తయారు చేసే వస్తువు ల వివరాలు, వాటిని ఏ విధం గా తయారు చేస్తారు, ఎక్కడికి మార్కెటింగ్ చేస్తారు, వాటి వ ల్ల కలిగే లాభాలు గురించి వివ రించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మహిళా సంఘ స భ్యులు ఏపీఎం రమేష్, సీసీ కిషన్ తదితరులు పాల్గొన్నా రు.

## 22న కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



కాగజ్ నగర్ రూరల్, జూలై 17 (ప్రజాజ్యోతి): కాగజ్‌నగర్ మండలనకు సంబంధించిన 58 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాధిముభారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు కాగజ్‌నగర్ ఎమ్మార్వో మధుకర్ తెలిపారు. 22న మంగళవారము రోజున చెక్కుల పంపిణి కార్యక్రమం ఉంటు ందని స్థానిక ఎమ్మెల్యే చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

## యదేశ్చగా అక్రమ మట్టి తవ్వకాలు

### నిద్రావస్థలో అధికారయంత్రంగం

చెన్నూరు, జూలై 17 (ప్రజాజ్యోతి): నిబంధనలను తుంగలో తొక్కి గత కొంత కాలంగా అన్నారం బ్యారేజ్ సమీపంలో పలువురు అధికారపార్టీ నాయకులు యదేశ్చగా అక్రమ మట్టి తవ్వకాలు నిర్వహిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తన నియోజకవర్గంలో అన్యాయలకు తావివ్వబోయేది లేదని బహిరంగ ప్రకటనలు చేస్తుండగా, ఆయన మాటలు లెక్కచేయకుండా సొంత పార్టీ నాయకులే చెన్నూరు మండలం సుందరశాల గ్రామంలో రాత్రింబవళ్ళు తేడా లేకుండా మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్నారు. ఇదేంటని అడ్డుకుంటున్న బ్యారేజ్ అధికారులను సైతం మంత్రి అనుచరులుగా చెప్పుకుంటూ అధికారుల పట్ల బెదిరింపులకు పాల్పడుతున్నారని, మంత్రి మాటలు సొంత పార్టీ నాయకులు పాటించకపోవడం హాస్యాస్పదం అని, ఇప్పటికైనా మంత్రి బ్యారేజ్ సమీపంలో నిర్వహిస్తున్న అక్రమ మట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



### అస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ వల్ల

# అపురూపమైన ప్రగతి సాధించాం

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### అభినవ మహల్ 3.0 సిరీస్‌కు జిల్లా కలెక్టర్





ఆదిలాబాద్ బ్యూరో, జూలై 17 (ప్రజాజ్యోతి): అస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ (ఏ బి పి) కేటగిరీలో అపురూపమై న అభివృద్ధిని సాధించామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్ట చేశారు.రాజ్యసభ టివి ఇంట ర్వ్యూ లో నార్నూర్ బ్లాక్ లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కా ర్యక్రమాలు పై జిల్లా కలెక్టర్ రా జర్షి షా మాట్లాడారు. నార్నూర్ బ్లాక్ అభివృద్ధి కార్యక్రమాలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందినవని అన్నారు. 2025- 26 సంవత్సరా నికి సంబంధిం చిన ప్రధాన మంత్రి అవార్డ్స్ ఫ ర్ ఎక్సలెన్స్ ఇన్ పబ్లిక్ అడ్మిని స్ట్రేషన్ లో భాగంగా, సంసద్ టీవీ లో ప్రసారమయ్యే ప్రతిష్ఠా త్మకమైన 'అభినవ పహల్3.0' సిరీస్ కు ఆదిలాబాద్ జిల్లా క లెక్టర్ రాజర్షి షా గత 16న ఆ హ్వానం లభించింది. ఈ సంద ర్భంలో, నార్నూర్ బ్లాక్ లో అ మలవుతున్న ఆస్పిరేషనల్ బ్లా క్ ప్రోగ్రామ్ (ఎబిపి) లో సాధిం చిన ప్రగతిని వివరించారు. కలె క్టర్ తో పాటు జిల్లా సంక్షేమ అ ధికారి ఈ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. నార్నూర్ బ్లాక్‌లో ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, పోషణ, మౌలిక వసతులు, సా మాజిక అభివృద్ధి వంటి ప్రధా న రంగాలలో చేపట్టిన అభివృ ద్ధి కార్యక్రమాలను వివరించా రు. ఈ కార్యక్రమాల ద్వారా నార్నూర్ బ్లాక్ లో సేవల చేరు వలో గణనీయమైన పురోగతి సాధించామని, ముఖ్యంగా గిరి జనులు, పేద వర్గాలకు అందు బాటులోకి తీసుకువచ్చిన అభి వృద్ధిని వివరించారు. ఈ సంధ ర్భంగా అధికారులు నార్నూర్ బ్లాక్ అభివృద్ధి కోసం నూతన ఆవిష్కరణలు, శాఖల సమ న్వ యం, పర్యవేక్షణ వ్యవస్థల ను ఎలా వినియోగించారో వివ రిస్తూ, ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రా మ్ ద్వారా సాధించిన విజయా లను చర్చించారు. అభినవ ప హల్ 3.0 సిరీస్ 2025- 26 లో భారత దేశం నలుమూలల నుంచి ఉత్తమ అభివృద్ధి కార్య క్రమాలను, ప్రధాన మంత్రి అవార్డ్స్ 2024 లో గుర్తింపు పొం దిన ప్రాథమిక విజయాలను ప్రజలకు పరిచయం చేయడ మే లక్ష్యంగా ప్రసారం అవు తోంది. నార్నూర్ బ్లాక్ అభివృ ద్ధికి జాతీయ స్థాయిలో గుర్తిం పు జిల్లాలో ఉన్న బాధ్యతా యుత పాలనకు, సంపూర్ణ అ భివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటు కు నిదర్శనం.భారత ప్రభు త్వం, కార్మికులు, ప్రజా ఫిర్యా దులు, పెన్షన్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన పరి పాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం నిర్వహిం చిన "సుశాసన పద్ధతులు" జా తీయ సదస్సులో భాగంగా, ప్ర ధాన మంత్రి ప్రజా పరిపాలన లో అత్యుత్తమ అవార్డు 2024 ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం (ఎ బిపి) కేటగిరీలో ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేకమైన గుర్తింపు లభించింది. ఈ సందర్భంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా, ఐఎఎస్ జూలై 17,18, 2025 తేదీలలో ఒడిశారాష్ట్రం, భువనేశ్వర్ లో జరిగిన ప్రధాన మంత్రి అవార్డుల ద్వారా గుర్తిం పు పొందిన ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం" (సెషన్ - 2)లో నార్నూ ర్ బ్లాక్ అభివృద్ధి ప్రయాణాన్ని వివరించారు. బ్లాక్ అభివృద్ధి లో ఉపయోగించిన పాఠాల ను, అనుభవాలను ఇతర జి ల్లాలతో పంచుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ నార్నూర్ బ్లాక్‌లో ఆరోగ్యం, విద్య, పోష ణ, వ్యవసాయం, ఉపాధి, మౌ లిక వసతులు వంటి రంగాల లో ముఖ్య పనితీరు సూచికలు (కెపిఎల్ఎస్)లో సాధించిన గణనీయమైన పురోగతిని వివరించారు. ముఖ్యంగా లక్ష్యి త వ్యూహాలు, డేటా ఆధారిత పరిపాలన, శాఖల సమన్వ యం, ప్రజాకేంద్రిత విధానాలు వంటి అంశాల ద్వారా నార్నూ ర్ బ్లాక్ లో సామాజిక-ఆర్థిక సూచికల్లో సాధించిన పురోగ తిని హైలైట్ చేశారు. ఈ కార్య క్రమంలో ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రో గ్రాం కేటగిరీలో అవార్డులు పొం దిన ఇతర జిల్లాల అధికారులు కూడా పాల్గొని, తమ ఉత్తమ చర్యలను, విజయ రహస్యాలను పంచుకున్నారు.

# సోషల్ మీడియాలో ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని

### ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖానాపూర్ జూలై 17(ప్రజా జ్యోతి ) డిజిటల్ మైక్రో ఫైనాన్స్ చైర్మన్ నిరుద్యోగులను మోసం చేసిన విషయంలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కిఎటువంటి సంబంధం లేదని ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గురువారం స్థానిక ఖానాపూర్ పోలీస్ స్టేషన్ లో సిఐ అజయ్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ల కు వేరువేరుగా పిర్యాదు చేశారు సామాజిక మాధ్యమాల్లో ఎమ్మెల్యే పైన తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తుల పైన పిర్యాదు చేశామని స్థానిక నాయకులు రాజుర సత్యం తోట సత్యం దొనికేని దయాకర్ మాజిద్ కావలి సంతోష్ కడార్లగంగ నరసయ్య సాజిద్ పాషా బాషట్టి నరసయ్య శెట్టి శ్యామ్ రావు అన్నారు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ని ఆ ప్రతిష్ట పాలు చేస్తూ... బిజెపి బీఆర్ఎస్ నాయకులు టీ న్యూస్ దమేరా శ్రీనివాస్ సుద్దాల ప్రభాకర్, కరిపే రాజ్ కుమార్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుగ్రూపులో ఎమ్మెల్యేను బద్నాం చేయడానికి పోస్టులు పెడుతున్నారని సోషల్ మీడియా వేదికగా ఎమ్మెల్యే పైనతప్పుడు ప్రచారం నిర్వహిస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కీచక ఉపాధ్యాయుడిని డిస్మిస్ చేయాలి..

### రాజా రమేష్, బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్




చెన్నూరు, జూలై 17 (ప్రజాజ్యోతి): దళిత నియోజకవర్గంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానో పాధ్యాయుడిని విధుల నుండి డిస్మిస్ చేయకుండా బదిలీ చేయడం సిగ్గు చేటని బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ రాజా రమేష్ అన్నారు. గత కొద్ది రోజుల క్రితం కోటపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ గురువారం రోజున కోటపల్లి ప్రధాన రహదారిపై బైటాయించి తీవ్ర ఆందోళన చేపట్టారు. నియోజకవర్గ కేంద్రానికి కూతవేటు దూరంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు విద్యార్థినీల పట్ల చేస్తున్న అసభ్య ప్రవర్తనపై మంత్రి స్పందించకపోవడం సమంజసం కాదని, విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఆశ్రమ పాఠశాల ప్రధానో పాధ్యాయుడిని డిస్మిస్ చేయడం మాని అతనికి మంత్రి వివేక్ వెంకటస్వామి కొమ్ము కాస్తూ బదిలీ చేయించాడానికి, ఇప్పటికైనా అభం శుభం తెలియని విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడిని విధుల నుండి తొలగించాలని రాజా రమేష్ డిమాండ్ చేశారు.

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- 8 మంది పై జైనథ్ పోలీస్ స్టే షన్ లో కేసు నమోదు, ఏడు గురి అరెస్ట్, నలుగురి రిమాం డ్
- నిందితుల్లో ఒక మైనర్
- 12 ద్విచక్ర వాహనాలు స్వాధీ నం
- జల్సా లకు అలవాటు పడి, మెకానిక్ వృత్తిని అడ్డుగా పెట్టు కుని దొంగతనాలు చేస్తున్న ముఠా
- చాకచక్యంగా పట్టుకున్న జైనథ్ పోలీసులు, అభినందించిన జి ల్లా ఎస్పీ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 17 (ప్రజాజ్యోతి):** ఓఅంతర్ రాష్ట్ర దొంగల ముఠా ను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహల్ తెలిపారు. ద్వి చక్ర వాహనాలను దొంగలించి నా, దొంగలించబడినా ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేసి నా నేరమేనని ఆయన పేర్కొ న్నారు. ఈ కేసులో 8 మందిపై జైనథ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి ఏడుగురిని అరెస్టు చేసి, నలుగురిని రిమాండ్‌కు తరలించినట్లు ఆయన వివరించారు. నిందితుల్లో ఒకరు మైనర్‌గా ఉన్నారని పేర్కొన్నారు. వారి వద్ద నుంచి 12 ద్విచక్ర వాహనాలు స్వాధీ నం చేసు కున్నామన్నారు. జల్సాలకు అలవాటు పడి మె కానిక్ వృత్తిని అడ్డు పెట్టుకొని ఈ మూఠా దొంగతనాలు చేస్తోందని, చాకచాక్యంగా పట్టు కొన్న జైనథ్ పోలీసులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందిం చారు.ద్విచక్ర వాహనాలను దొంగ లించిన నిందితులు బేల కు చెందిన సుమిత్ స కర్కర్, వయసు: 20, వృత్తి: మెకానిక్, 17 ఏళ్ల మైనర్, బేల కృష్ణ తాన్బా నఖతే, కలీ, మ హారాష్ట్ర సలీం, షేక్ షకీల్, డ్రై వర్ బేల అరేస్ట్ అయిన వారిలో ఉన్నారని ఆయన తెలిపారు. దొంగ వాహనాలను కొన్న నిందితులు అబ్రార్ ఖాన్, స్క్రాప్ వ్యాపారం, షేక్ ఇబ్రహీం హా జీమియా, స్క్రాప్ వ్యాపారం, సాయి, మెకానిక్ లు కూడా జల్సాలకు అలవాటు పడి మె కానిక్ వృత్తిని అడ్డుగా ఉంచు కొని దొంగతనాలకు చేస్తున్న ముఠా ను జైనథ్ పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ జైనథ్ పోలీస్ స్టేషన్ ను సంద ర్శించిన సందర్భంగా ఒక పత్రిక ప్రకటన ద్వారా వివరాల ను వెల్లడించారు. బేల మండ లానికి చెందిన మెకానిక్ సుమి త్, వారి మిత్రులు మైనర్ స లీం, షకిల్ లతో కలిసి మహా రాష్ట్రకు చెందిన కృష్ణతో గ్యాంగ్‌గా ఏర్పడి ఆదిలాబాద్ వన్ టౌన్, బేల, జైనథ్, కోర్పణ, మండ లాలలో దొంగతనాలు చేస్తూ, వాహనాలకు ఇంజన్లు మారుస్తూ ఇతరులకు అమ్ముతూ నేరాలకు పాల్పడడం జరి గిందని తెలిపారు. నిందితు లందరినీ జైనథ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందని, అదేవిధంగా నిందితుల వద్ద నుండి వాహనాలను కొను గోలు చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరిగిం దని తెలిపారు. మొత్తం 12 వాహనాలను స్వాధీనం చేసుకోవ డం జరిగిందని తెలిపారు. ఫిర్యా దుదారుడు మద్దులవార్ రమేష్ జైనాథ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా తాను శ్రీ లక్ష్మీ నారాయణ ఆలయం వ ద్ద పార్క్ చేసిన తన హీరో హొండా స్ప్లెండర్ ప్లస్ మో టార్ సైకిల్ (నంబర్: ఎపి 01 ఎఎ-0466) ను గుర్తు తెలియ ని వ్యక్తులు చోరీ చేశారని తెలి పారు. ఫిర్యాదు అందుకున్న జైనాథ్ ఎస్ ఐ కేసు క్రైం నం .184/2025 %ఖ/ం% 303(2) బిఎన్ ఎస్ ప్రకారం నమోదు చేశారు. గురువారం ఉదయం 04:00 గంటల సమయంలో జైనాథ్ ఎస్ ఐ సిబ్బందితో కలి సి జైనథ్ మండల పరిధిలో రా త్రి గస్తీ నిర్వహిస్తున్న సమయం లో దీపాయిగూడా చౌరస్తా వద్ద ముగ్గురు వ్యక్తులు బైక్‌పై అను మానా స్పదంగా ప్రయాణిస్తూ కనిపించగా, పోలీసులు వారిని ఆపేందుకు ప్రయత్నించగా, వారు పారిపోవడానికి ప్రయ త్నించారు. వెంటనే పోలీసులు వెంటపడుతూ వారిని పట్టుకున్నారు. వారిని విచారించగా సుమిత్ సకర్కర్ (20), బైక్ మెకానిక్‌గా పనిచేస్తూ, దహే గావ్ గ్రామానికి చెందిన మైనర్ షేక్ షకీల్ తో స్నేహం పెంచుకు న్నాడు. వీరితోపాటు సలీం అనే వ్యక్తితో కలిసి దొంగత నాలను చేయడం ప్రారంభిం చారు. అనంతరం వీరందరూ కలిసి మోటార్ సైకిల్‌లు చోరీ చేసి అవి డబ్బుగా అమ్మేలా ఒక పథకం రచించారు. సమిత్ తన స్నేహితుడు మహారాష్ట్రకు చెందిన నఖతే కృష్ణ అనే మరో వ్యక్తిని కలిసి ఇదే పథకం వివరించి అతడిని కూడా చోరీలకు భాగస్వామిగా చేసుకున్నాడు. వారు మహా రాష్ట్రలోని దుర్గడి గ్రామానికి వెళ్లి అక్కడి నుంచి కలిసి వివిధ ప్రాంతాలలో మో టార్ సైకిళ్లు దొంగిలించేవారు. దొంగిలించిన వాహనాలను స్క్రాప్ వ్యాపారులకు అమ్మే వారు.పోలీసులు మొత్తం 12 మోటార్ సైకిళ్లు స్వాధీనం చే సుకున్నారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు. ఒక మై నర్‌ను జువెనైల్ హోమ్‌కు తర లించారు. మిగిలిన నిందితుల కు బిఎన్ ఎస్ సెక్షన్ 35(3) ప్రకారం నోటీసులు జారీ చేయ డం జరిగిందని తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన జై నథ్ సిఐడి సాయినాథ్, ఎస్ఐ గౌతమ్, సిబ్బంది వికాస్, నరే ష్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభి నందించారు.

# అతివలకు ఆపదకాలంలో అండగా ఉండాలి

- సఖి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ
- మహిళలపై జరుగు నేరాలకు అడ్డుకట్ట వేస్తూ వారికి అండ గా ఉండాలని ఆదేశం
- సఖి కేంద్రం ద్వారా పోలీసు స హాయం, న్యాయ సలహా, వై ద్య సహాయం, తాత్కాలిక వ సతి, కౌన్సిలింగ్ సేవలు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**ఆదిలాబాద్ బ్యూరో జూలై 17 (ప్రజాజ్యోతి):** ఆపత్కాలంలో ఉన్న అతివ ల కు అండగా ఉండాలని సఖి కేం ద్రం సిబ్బందికి జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపిఎస్ తెలిపా రు. గురువారం స్థానిక కలెక్టర్ చౌరస్తాలో సఖి కేంద్రాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తో కలిసి సంద ర్శించి పరిశీలించారు. సఖి కేంద్రం ద్వారా మహిళలకు అందుతున్న సేవ లపై సమీ క్షించారు. ముఖ్యంగా ఆదిలా బాద్ సఖి కేంద్రం ద్వారా కు టుంబ కలహాలతో ఉన్న మ హిళలకు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ సేవలు అందించబ డతాయని, కౌన్సిలింగ్ ద్వారా సంపరిష్కారం కానీ సందర్భా లలో పోలీసు సహా యం, న్యా య సహాయంతో అతివలకు తగు న్యాయం చేకూర్చే సేవలు లభిస్తాయని, ఎలాంటి ఆపద సందర్భంలోనైనా అతివలు స ఖి కేంద్రాన్ని సంప్రదించిన యెడల వైద్య సదుపాయం, వసతి సదుపాయం ఉంటుందని తెలి పారు. మహిళలు యువతు లు, చిన్నారులు, ప్రతి ఒక్కరూ సఖి కేంద్రాన్ని యొక్క సేవలను ఆపద సమయంలో సద్విని యోగం చేసుకోవాలని సూచిం చారు. ప్రజలు అత్యవసర స మయాలలో డయల్ 100 సేవ లు లేదా సఖి కేంద్రం కై 181 నెంబర్ పై సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్ర నిర్వాహకులు, ఆది లాబాద్ ఒకటో పట్టణ సిఐ బి సునీల్ కుమార్, సఖి సెంటర్ సిబ్బంది లావణ్య, సంఘ మి త్ర, అక్షయ్, నాగమణి సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల కొరకు సహాయ ఉపకరణాల పథకం అమలు

## జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి

**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి, జూలై 17 (ప్రజాజ్యోతి):** దివ్యాంగుల కొరకు సహాయ ఉపకరణాల పథకం అమలు చేయడం జరుగుతుందని కొమరం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి తెలిపారు కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో దివ్యాంగుల కొరకు ఏర్పాటు చేసిన సహాయ ఉపకరణాల పంపిణీ శిబిరాన్ని జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ తో కలిసి పరిశీలించారు సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల కొరకు సహాయ ఉపకరణాల పథకాన్ని అమలు చేస్తుందని అర్హత కలిగిన దివ్యాంగులకు పరికరాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. శిబిరంలో దివ్యాంగుల అర్హత పరిశీలన పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, అర్హత కలిగిన వారికి ప్రభుత్వం అందించే సహాయ ఉపకరణాలు సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు పలువురు దివ్యాంగులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉపకరణాలను దివ్యాంగులు సద్విని యోగం చేసుకోవాలని అర్హత గల ప్రతి ఒక్కరికి సహాయ ఉపకరణాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు సంక్షేమ శాఖ సిబ్బంది దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల్లో పోషక ఆహార లోపాన్ని నియంత్రించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**కొమరం భీం జిల్లా ప్రతినిధి, జూలై 17 (ప్రజాజ్యోతి):** పిల్లలలో పోషక ఆహార లోపం నిష్పత్తిని తగ్గించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి యూనిసెఫ్ ప్రతినిధులతో జిల్లాలో పోషక ఆహార లోపం కలిగిన పిల్లల నిష్పత్తిని తగ్గించడానికి తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పిల్లలలో పోషక ఆహార లోపం కలిగిన వారిని గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి పోషక ఆహార లోపం గల వారిని గుర్తించాలని వారికి సకాలంలో పోషక ఆహారం అవసరమైన మందులు అందించి పోషకాహారాలు లోపాన్ని అధిగమించేందుకు చర్యలు తీసు కోవాలని తెలిపారు. పోషకాహార లోపం నిష్పత్తిని తగ్గించేందుకు చిన్న పిల్లలకు సరైన సమయంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. జిల్లాలో పోషకాహార సంబంధిత ప్రయ త్నాలకు యూనిసెఫ్ బృందం సహకారంతో క్షేత్రస్థా యిలో పర్యటించి వివరాలు సేకరించాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, యూనిసెఫ్ పోషకాహార నిపుణురాలు డా. ఖ్యాతి తివారి, న్యూట్రిషన్ ఆఫీసర్ రేష, బృంద సభ్యులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# వైద్య ఆరో గ్యశాఖ డైరెక్టర్‌ని కలిసిన మాజీ ఎంపీ సోయం



**ఆదిలాబాద్ బ్యూరో జూలై 17 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ లోని వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ కార్యాలయం లో గురువారం డైరెక్టర్ రవీందర్ నాయక్ ని మాజీ ఎంపీ సో యం బాపూరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రభలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో గిరిజనులు, గిరిజ నేతరులందరికి మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చెయ్యాలని డైరెక్టర్‌ను కోరారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించి ఆదిలాబాద్ వైద్య ఆరోగ్య శా ఖకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్టు సోయం బాపూరావు తెలిపారు.

# పెండింగ్ బిల్స్ చెల్లించాలి హెల్త్ కార్డ్స్ వెంటనే అమలు చేయాలి

**తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒడ్నాల రాజశేఖర్**



**ఇచ్చోడ రూరల్, జూలై 17 (ప్రజాజ్యోతి):** ప్రస్తుత విద్యా సంవత్సర సభ్యత్వ అభియాన్‌లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలోని వివిధ పాఠశాలలలో తపస్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ని ర్వహించారు.ఈ సందర్భంగా పలు పాఠశాలలను సందర్శిం చి వివిధ ఉపాధ్యాయ సమ స్యలపై మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు లను చెల్లించాలని, ఉ ద్యోగ, ఉపాధ్యాయులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డిఏ పిఆర్సిలను వర్తింప జేయాలని,ప్రభుత్వాన్ని సంఘ పక్షాన డిమాండ్ చేశారు. తపస్ యొక్క భావజాలం నచ్చి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తపస్ సంఘంలో సభ్యులుగా చేరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆది లాబాద్ జిల్లా అధ్యక్షులు సునీ ల్ చవాన్, మండల అధ్యక్ష, ప్ర ధాన కార్యదర్శి జై గోపాల్ చౌ హన్, గడ్డేవార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల డిప్యూటేషన్ ఉత్తర్వులు ఉప సంహరించు కోవాలి

**అదనపు కలెక్టర్‌కు లింగాపూర్ గ్రామసుల వినతి**



**కడెం, జూలై 17 (ప్రజాజ్యోతి):** మండలంలోని లింగాపూర్‌లో జిల్లా పరిషత్ పాఠశాలలోని ఇద్దరు ఉపాధ్యాయులను డి ప్యూటేషన్ పై ఇతర పాఠశాలకు పంపే ప్రయత్నాలు జరుగు తున్నాయని, ఈ మేరకు అధికారులు ఉత్తర్వులు సైతం సి ద్ధం చేశారని వెంటనే ఆ ఉత్త ర్వులను ఉపసంహరించు కోవాలని లింగాపూర్ గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామస్తులు జిల్లా అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రతి సంవత్సరం జిల్లాలో లింగాపూర్ పాఠశాల మంచి ఫలితాలు సాధిస్తుందని ఇటీవలే పాఠశాలలో ఎన్ సిసి కూడా ప్రారంభించడం జరిగిందని అదనపు కలెక్టర్ కు వివ రించారు. సానుకూలంగా స్పం దించిన అదనపు కలెక్టర్, ఈ విషయమై జిల్లా విద్యాధికారితో మాట్లాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో కడెం మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, విఐడిసి చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, ఆకుల లచ్చన్న, పాఠశాల ఉపాధ్యా యుడు బాలాజీ, కమ్మల స్వామి, సుతారి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ మరణం తీరని లోటు

**భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి కన్నీటి వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్**



**ఇచ్చోడ రూరల్, జూలై 17 (ప్రజాజ్యోతి):** ఇచ్చోడ మండలంలోని ధర్మ పురి గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకు లు, ఇచ్చోడ మండల మొట్ట మొదటి ఎంపీపీ గెలిచిన దుక్రే సుభాష్ పాటిల్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాధవ్ హుటా హు టిన హైదరాబాద్ నుంచి గురువారం ఉదయం ధర్మపురి గ్రామంలో జరిగిన పాటిల్ అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. ముందుగా భౌతికకాయాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మా ట్లాడుతూ సుభాష్ పాటిల్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసు కున్నారు. ఇచ్చోడ మండల ఏ ర్పాటు తర్వాత మొట్ట మొద టి ఎంపీపీగా సుభాష్ పాటిల్ ప్రజలకు సేవలు అందించా ర న్నారు. స్వర్గలోకంలో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భ గ వంతుని వేడుకున్నారు. ఎ మ్మెల్యే వెంట ఆయా మండ లాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి భరోసా కార్యక్రమంలో వినతులు స్వీకరించిన ఎంపీ జీ నగేష్



**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 17 (ప్రజాజ్యోతి):** బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ పార్ల మెంట్ సభ్యులు జి. నగేష్ గు రువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బిజెపి భరోసా కార్యక్రమంలో పాల్గొని నాయకులు, కార్యకర్తల నుంచి వచ్చి న వినతులను స్వీకరించారు. ఖమ్మం, మెదక్, పాతబస్తీ నుంచి వచ్చిన వారి వినతులను స్వీకరించారు. అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. మహా రాష్ట్ర కిన్వట్ నుండి వారి విన తులను సంబంధిత అధికారు లకు సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరినట్లు ఎంపీ జి.నగేష్ తెలిపాంరు.

# ఉన్నత విద్య లో రాణిస్తున్న పోలీసు పిల్లలకు అభినందనలు

- ఐఐటి అడ్వాన్స్ పరీక్షలు జాతీ య స్థాయిలో ర్యాంకులు సా ధించిన పోలీసు పిల్లలు
- ఐఐటీలో సీట్లు సాధించిన ము గ్గురు పోలీసు పిల్లలకుశాలువా తో సత్కరించి అభినందనలు
- ఒకొక్కరికి 10000 నగదు బ హుమతి అందజేసిత
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో జూలై 17 (ప్రజాజ్యోతి):** ఉన్నత విద్యలో రాణిస్తున్న పో లీసుల పిల్లలకు జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ అభినందనలు తెలిపారు. ఐఐటీ అడ్వాన్స్ ప రీక్షలు జాతీయస్థాయిలో ర్యాం కులు సాధించిన పోలీస్ పిల్లలను ఈ సందర్భంగా ఎస్పీ అభి నందించారు. ఐఐటీలో సీట్లు సాధించిన ముగ్గురు పోలీస్ పి ల్లలకు శాలువాలతో సత్కరిం చి అభినందనలు తెలిపారు. ఒక్కొక్కరికి పదివేల రూపాయల నగదు బహుమతి అంద జేసి జిల్లా ఎస్పీ ప్రోత్సహి ంచారు.

**ర్యాంకులు సాధించిన విద్యార్థు ల వివరాలు**

చౌహన్ కార్తీక్ (కానిస్టేబుల్ చౌ హాన్ విజయ్ సింగ్ కుమారు డు ర్యాంక్ – 787, రాథోడ్ లా వణ్య ( హెూంగార్డ్ రాథోడ్ గణ పతి కుమార్తె), ర్యాంక్ – 803, రాథోడ్ గోవర్ధన్ (కానిస్టేబుల్ రాథోడ్ రమేష్ కుమారుడు), ర్యాంక్ – 1506 ఇలా ఉన్నాయ ని ఆయన పేర్కొన్నారు. పోలీ సు కుటుంబ సభ్యుల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి ఉ న్నత స్థానాలకు ఎదగాలని జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ ఆకాంక్షించారు. గురువా రం స్థానిక పోలీసు ముఖ్య కా ర్యాలయం లో ఐఐటి అడ్వా న్స్ లో ఆల్ ఇండియా ర్యాంకు లు సాధించిన ముగ్గురు పోలీ సు పిల్లలను జిల్లా ఎస్పీ ప్రత్యే కంగా ఆహ్వానించి శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి అభి నందించి పదివేల రూపాయల ను ఒక్కొక్కరికి బహుమతిగా అందజేసి ప్రోత్సహించారు. ఆ దిలాబాద్ జిల్లాలోని ప్రతి ఒక్క రూ అభివృద్ధి దిశగా అడుగు లు వేస్తూ జిల్లాకు, జిల్లా పోలీ సు వ్యవస్థ కీర్తి ప్రతిష్టలను పెం పొందించే విధంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఉన్న త లక్ష్యాల నేర్పరచుకొని వాటి ని సాధించే దిశగా ప్రతిరోజు క ష్టపడి చదవాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో బి సూప రింటెండెంట్ సులోచన, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెం చల వెంకటేశ్వర్లు, సీసీ కొండరా జు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, వా మన్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపద సమయాలలో మొదటి ఆపద్బాంధవుడు పోలీసు

- డయల్ 100 లోని పెట్రో కార్, బ్లూ కోర్ట్ సిబ్బందికి సిపిఆర్, అత్యవసర సమయాలలో స్పందించేందుకు శిక్షణ
- ప్రథమ చికిత్స పై నిష్ణా తులైన డాక్టర్లచే ఒకరోజు శిక్షణ
- ఆపద సమయాలలో సిపిఆర్ ఎప్పుడు చేయాలి, ఎందుకు చేయాలి? ఎలా చేయాలి, అనే అంశాలపై పూర్తి శిక్షణ
- రెండు విడతలలో పాల్గొననున్న 120 పోలీసు సిబ్బంది
- ఎస్పీ అఖిల్ మహాజన్





**ఆదిలాబాద్ బ్యూరో జూలై 17 (ప్రజాజ్యోతి):** ఆపద సమయాలలో ఆప ద్బాంధవుడుగా సంఘటనా స్థ లాలకు మొదటగా చేరుకుని విధులను నిర్వర్తించే పోలీసు కు ప్రథమ చికిత్సలపై పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎ స్ దూర దృష్టికి గురువారం శ్రీ కారం చుట్టారు. ఇందులో భా గంగా సిబ్బందికి ఒకరోజు శిక్ష ణ కార్యక్రమాన్ని ప్రారంభించా రు. ఈ శిక్షణ కార్యక్రమంరెండు విడుతలుగా ఐదుగురు నిష్ణా తులైన డాక్టర్ల చే బ్లూ కోర్ట్ డ యల్ 100 పెట్రో కార్ సిబ్బంది కి ప్రధాన చికిత్సలపై శిక్షణ అం దిస్తారు. ఈ కార్యక్రమంలో జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అత్య వసర సమయంలోనైనా పోలీ సులు ముందుండి సంఘటనా స్థలాలకు చేరుకుని ఉంటారని, ఆ సందర్భంలో ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా సిబ్బంది ఆపగలకే శక్తి ఉంటుం దని దానికి అనుగుణంగా ప్రథ మ చికిత్సలపై శిక్షణను అం దించి తమ వంతు ప్రయత్నా న్ని చేయాలని సూచించారు. మొదటగా శిక్షణను అందించే కార్యక్రమాలలో సిపిఆర్ ము ఖ్యమైనదని, సిపిఆర్ ఏ సమ యంలో చేయాలి, ఎలా చేయా లి, ఎంత సమయం వరకు చే యాలి అనే అంశాలపై డాక్టర్లచే డెమో కార్యక్రమాన్ని నిర్వహిం చి సిబ్బందికి శిక్షణ అందించా రు. అదేవిధంగా ఎలక్ట్రిక్ షాక్ కలిగిన సందర్భంలో చేయవల సిన ప్రధాన చికిత్స పై, పాము కాటు జరిగిన సందర్భంలో చే యవలసిన ప్రథమ చికిత్స పై, అగ్ని ప్రమాదం జరిగిన సంద ర్భంలో చేయవలసిన ప్రథమ చికిత్సలపై నడుచుకోవలసిన తీరులపై శిక్షణను అందించను న్నట్లు తెలిపారు. ఇలాంటి ప్ర మాదాలు అనుకోకుండా సంభ వించినప్పుడు ప్రాణ నష్టం త గ్గించడానికి ఇలాంటి శిక్షణ కా ర్యక్రమాలు ఎంతగానో ఉప యో గపడతాయని, ప్రతి ఒక్క రు క్షుణ్ణంగా పరిశీలించి నేర్చు కోవాలని సూచించారు. అత్య వసర సమయంలో వైద్యులను సహాయానికి పిలిచి, సహాయం వచ్చే సమయంలోపు ఇలాంటి ప్రథమ చికిత్సలను అవసరం వరకే చేయాలని, ఖచ్చితంగా శిక్షణ తీసుకున్న వారే సరైన ప ద్ధతిలో సిపిఆర్ చేసి బాధితు లని బ్రతికించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఏఆర్ డిఎస్పి ఇంద్ర వర్ధన్, ట్రా ఫిక్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమా ర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి ముర ళి, శిక్షణను అందించనున్న డా క్టర్లు అనేస్తిషియ స్పెషలిస్ట్ మ హేందర్, సతీష్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్, డయల్ 100 బ్లూ కోర్టు సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశలు వమ్ము చేయను

*ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్*



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 17 (ప్రజాజ్యోతి):** నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా దశల వారిగా స మస్యలను పూర్తిస్థాయిలో ప రిష్కరించే దిశగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో పాయల్ శంకర్ ఎమ్మె ల్యేగా విజయం సాధిస్తే తిరు మలలో తలనీలాలు సమర్పి స్తామని జైనథ్ మండలం ఆడ గ్రామస్తులు మొక్కుకోగా ఇటి వల దాదాపు 150 మంది తిరు పతి వెళ్లి స్వామివారికి తలనీలాలు సమర్పించారు. ఈ నేప థ్యంలో గురువారం గ్రామంలోని ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. ఎమ్మెల్యే దం పతులు పూజా లో పాల్గొని వ్ర తాన్ని ఆచరించారు. వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. గ్రామస్తులు తమపై చూ పిన ఆదరాభిమానాలకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ నియోజ కవర్గాన్ని అభివృద్ధి బాటలో నడపడమే లక్ష్యంగా అహర్నిశ లు కృషి చేస్తున్నానని అన్నా రు. తనపై ప్రజలు ఎంతో నమ్మ కంతో బాధ్యతలు అప్పగించా రని, అందుకు తగ్గట్లు గానే ఆ దిలాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చే శారు. స్వామివారి కృపతో ప్ర జలంతా సుభిక్షంగా జీవించాల ని ఆకాంక్షించారు.

## బీర్ నంది పాఠశాలలో గోరింటాకు సంబరాలు

**ఖానాపూర్ జూలై 17 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ బీర్ నంది పాఠశాలలో గోరింటాకు వేడుకలు విద్యార్థినిలతో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోరింటాకు వల్ల శరీరంలోని వేడిని తగ్గిస్తూ రోగ నిరోధక శక్తిని పెంచుతుందని హెచ్ఎం జివిల్వి ప్రసాద్ తెలిపారు. ఉపాధ్యాయులు నారాయణ ప్రశం జిత్ రాఘవేందర్ మహిళా ఉపాధ్యాయులు వనజ అనూష విద్యార్థినులు పాల్గొన్నారు ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వల్ల జరిగే లాభాలు విద్యార్థులకు వివరించారు.



## అధికారులతోనే ఆటలా..

**ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేస్తున్న సాండ్ బజారు పనుల అడ్డగింపు**

**ప్రభుత్వ హెచ్చరికా బోర్డు ధ్వసం**

**వెనకుండి నడిపిస్తున్న ఓ మాజీ వైస్ ఎంపీపీ, ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు**



**చెన్నూరు, జూలై 17 (ప్రజాజ్యోతి):** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణకు అక్రమార్కులు మరోమారు యత్నించారు. పట్టణ శివారు సర్వే నెం 863లో గల ప్రభుత్వ స్థలంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చెన్నూర్ పరిసర ప్రాంత ప్రజలకు గోదావరి ఇసుక అందించేందుకు గానూ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న సాండ్ బజారు పనులను నిలిపి వేసి, అట్టి స్థలంలో రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరికా బోర్డును ధ్వంసం చేశారు. గత కొన్నేళ్లుగా మాజీ వైస్ ఎంపీపీ, ఆస్నాద్ గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించే వ్యక్తి తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు జర్నలిస్టులకు ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలంపై కన్నేసి కబ్జా చేసేందుకు విశ్వ ప్రయత్నం చేస్తుండగా కొద్ది రోజుల క్రితం దానిని ప్రభుత్వ స్థలంగా గుర్తించి రెవెన్యూ అధికారులు హెచ్చరికా బోర్డు ఏర్పాటు చేశారు. ఇప్పటికే రెండు సార్లు హెచ్చరికా బోర్డు తొలగించినా ఎలాంటి చర్యలు తీసుకోని కారణంగానే ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు అక్రమార్కులు రెచ్చిపోతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని బీఆర్ఎస్ నాయకులు కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తూ మూడు సార్లు హెచ్చరికా బోర్డు మాయం చేసిన అక్రమార్కులపై ఓ సారి నామమాత్రంగా కేసు నమోదు చేసి కనీసం హెచ్చరించకుండా వదిలి వేశారని, ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాన్ని కబ్జాకు ప్రయత్నిస్తున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని, స్థానికులు, జర్నలిస్టులు కోరుతున్నారు. ఈ విషయమై చెన్నూరు ఎమ్మార్వో మల్లికార్జున్ ను వివరణ కోరగా ప్రభుత్వ స్థల ఆక్రమణకు ప్రయత్నిస్తే ఊరుకోబోమని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## కోడిగుడ్లు సరఫరా చేసేందుకు అభ్యర్థుల నుండి టెండర్ల స్వీకరణ

*జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి*



**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి, జూలై 17 (ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ జిల్లాలో వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వసతి గృహాలు అంగన్వాడీ కేంద్రా లు, రెసిడెన్షి యల్ పాఠశాలలు కళాశాలలకు నియమాల ప్రకారం కోడిగుడ్లు సరఫరా చేసేందుకు ఆసక్తి గల పౌల్ట్రీ ఫారం నిర్వాహకుల నుండి టెండర్లు స్వీకరించడం జరుగు తుం దని కొమరం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి ఒక ప్రకటనలో తెలిపారు అభ్యర్థులు ప్రాసెసింగ్ ఫీజు 10 వేల రూపాయలు, ఈ. ఎం. డి. (1% టెండర్ విలువ పైన) ను జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కొమురం భీం ఆసిఫాబాద్ పేరిట డి డి చెల్లించి అంతర్జాలంలో http://tender.telangana.gov.in నందు మాత్రమే దాఖలు చేయాలని సంబంధిత పత్రాలు, ఈ. ఎం. డి. లను నిర్ణీత గడువులోగా జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఈఎండి, ప్రాసెసింగ్ ఫీజు చెల్లించని టెండర్లు నిర్ణీత సమయంలో పత్రాలు సమర్పించని దరఖాస్తులను తిరస్కరించడం జరుగుతుందని, ఇతర వివరాలకు 9966853227 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. అంతర్జాలంలో ఈ నెల 21వ తేదీ ఉదయం 11:30 గంటలకు బీడ్ డాక్యుమెంట్ అందుబాటులో ఉంటుందని, ప్రీ బిడ్ మీటింగ్ ఈనెల 19వ తేదీ ఉదయం 11:30 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఆగస్టు 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా బీడ్ డాక్యుమెంట్ డౌన్లోడ్ చేసుకోవాలని, అంతర్జాలంలో బిట్స్ సమర్పించాలని, 6వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయంలో హార్డ్ కాపీలు సమర్పించాలని తెలిపారు. 7వ తేదీ ఉదయం 11:30 గంటలకు టెక్నికల్ బీడ్ తెరవడం జరుగుతుందని 8వ తేదీ ఉదయం 11:30 గంటలకు ప్రైస్ బీడ్ తెరవడం జరుగుతుందని తెలిపారు.